01ATP24F_01ATP24F.qxd 24-10-2024 PM 11:01 Page 1

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 25 అక్టోబర్ 2024 పేజీలు : 04


# భైరవానితిప్ప ప్రాజెక్టు సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యేలు కాలవ, అమిలినేని

భైరవానితిప్ప ప్రాజెక్టులో గంగపూజ చేస్తున్న ఎమ్మెల్యేలు కాలవ, అమిలినేని

గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యేలు

**గుమ్మఘట్ట, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

భైరవానితిప్ప ఆయకట్టు రైతుల్లో ఆనందం అములుకుంది. 2022-23 రబీ తర్వాత 2024లో వర్షాలు కారణంగా భైరవానితిప్ప ప్రాజెక్టు 1.92టిఎంసీల నీరు చేరాయి. ప్రాజెక్టు మొత్తం సామర్థ్యం 2.0టిఎంసిలు కాగా 1.92టిఎంసీలు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మండలంలోని భైరవానితిప్ప ప్రాజెక్టుల్లో గురువారం ఇరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబులు కలిసి గంగపూజ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం కుడి, ఎడమ కాలువలైన ఆరు.ఏడు రెండు గేట్ల ద్వారా సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో అతి కొంత కాలంగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని భైరవానితిప్ప ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిందన్నారు. దీంతో డ్యాంలలో నీటి సామర్థ్యం ఎక్కువ కావడంతో నటిని నదిపరివాహక ప్రాంతాలకు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. మును ముందు రైతులకు సాగునీటిని అందించే విధంగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఏన్డీఏ కూటమి ప్రభుత్వంలో జీడిపల్లి రిజర్వాయర్ నుండి భైరవానితిప్ప ప్రాజెక్టుకు నీటిని మళ్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహాయ సహకారాలతో సర్వం సిద్ధం చేయనున్నట్లు ఆయన తెలిపారు. రానున్న కాలంలో రైతుల కల్లో ఆనందం చూడబోతున్నామని ఆయన పేర్కొన్నారు.

భైరవానితిప్ప ప్రాజెక్టు వివరాలు...

భైరవానితిప్ప ప్రాజెక్టు సామరథ్యం.. 2.0టిఎంసిలు

ప్రస్తుతం నిలువ ఉన్న వరద నీరు 1.922టిఎంసిలు

ఇన్‌ఫ్లో 2,793క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో ఎడమ కాలవ ద్వారా 119క్యూసెక్కులు, కుడి కాలవ ద్వారా 6క్యూసెక్కులు, 6,7గేట్ల ద్వారా 876క్యూసెక్కులు,

ప్రాజెక్టుకు సంబందించిన ఆయకట్టు మొత్తం 12వేల ఎకరాలు,

ఎడమ కాలువకు 8,600ఎకరాలు గాను రబీ సీజన్లో భాగంగా 3వేల ఎకరాలకు సాగు నీరు అందజేయడం జరుగుతుంది. 3400ఎకరాలకు గాను 2వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో డిఈ బలరాం, ఏఈ సాయిరాం, అటెండర్ రామాంజినేయులు, మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలవ సన్నన్న, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న క్రిష్ణ, కేపిదొడ్డి నాగరాజు, గోనబావి దానవేంద్ర, హీరేహాళ్ కన్వీనర్ హనుమంతరెడ్డి, రాయదుర్గం కన్వీనర్ హనుమంతు, హీరేహాళ్ క్లస్టర్ ఇన్‌చార్జ్ మోహన్‌రెడ్డి, బేలోడు సంజీవ, వీరాపురం సర్పంచ్ నాగరాజు, గుమ్మఘట్ట సర్పంచ్ విజయలక్ష్మి, రంగసముద్రం సర్పంచ్ కుమారుడు శివ, బ్రహ్మసముద్రం మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల్లో వెల్లివెరిసిన ఆనందం

# సకాలంలో స్పందించి భారీ నష్టాన్ని అరికట్టాం

**- ప్రజలు, అధికారులు, మీడియా భాగస్వామ్యంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాం**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

జిల్లాలో అనుకోకుండా వచ్చిన వరదలతో ప్రాణ నష్టాన్ని నివారించామని సకాలంలో స్పందించి భారీ నష్టం జరగకుండా అరికట్టామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం ఆకస్మిక వరదలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.

పావగడ, కనగానపల్లి, రాప్తాడు నుండి పండమేరు వంక ద్వారా అనంతసాగరం, బుక్కరాయసముద్రం చెరువుకు వరద నీరు చేరుకుందన్నారు. అధికారులు అప్రమత్తమై దాదాపు 110 కుటుంబాలను రెవెన్యూ అధికారులు, పోలీసులు కాపాడడం జరిగిందన్నారు. మరొక కుటుంబం మిద్దెపైకి చేరుకోవడంతో వారిని అనంతపురం ఫైర్‌స్టేషన్ నుండి ల్యాడర్ తెప్పించి కాపాడడం జరిగిందన్నారు. నాలుగు కాలనీలు, రామకృష్ణ కాలనీ చుట్టుపక్కల 2 కాలనీలు, ఒక స్కూల్‌లోకి నీరు చేరడంతో మూడు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 375 మంది వరద బాధితులను అక్కడికి తరలించి వారికి భోజనం సదుపాయం కల్పించామన్నారు. వరద బాధితులకు ఆహారప్యాకెట్లు, బిస్కెట్లు, వాటర్‌ప్యాకెట్లు, పాలను అందించడం జరిగిందన్నారు. 361 మంది వరద బాధితుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి బియ్యం, కందిబేడలు, పామోలిన్, ఉల్లిగడ్డలు, బంగాళా దుంపలు అందించడం జరిగిందన్నారు. వర్షాల వల్ల జిల్లాలో 456.92 హెక్టార్లలో వ్యవసాయ పంటలు నష్టమై 2.66 కోట్లు, ఉద్యాన పంటలు సంబందించి 68.20 హెక్టార్లలో 73.19 లక్షలు, నాలుగు లక్షల విలువగల 40 కచ్చా ఇళ్లు నష్టం కాగా 2 పశువులు, 10 లక్షల రూపాయల విలువైన 100 మేకలు నష్టపోగా వాటిని సంబంధించి ప్రాథమిక అంచనా వేయడం జరిగిందన్నారు. భారీ వర్షాలు, వరదలకు సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి విపత్తు నిర్వహణ శాఖ డైరెక్టర్‌తో తాను మాట్లాడుతూ తాజా సమాచారాన్ని వారికి చేర వేయడంతో పాటు ఎప్పటికప్పుడు వరద సమాచారాన్ని తెలుసుకుంటూ ప్రజలను అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, దీంతో ప్రాణనష్టాన్ని నివారించగలిగామన్నారు. శుక్ర, శనివారాలోలన ఇళ్ల నష్టానికి సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి అంచనాలను రూపొందించి తమకు తెలియచేస్తారని, ఈ నెల 26వతేదీన నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. వరద బాధితుల ఆధార్ లింక్ కలిగిన బ్యాంకు అకౌంట్లకు నేరుగా పరిహారం జమ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి నష్టపరిహారాన్ని అంచనా వేయడంలో నియమ నిబంధనలు పాటించాల్సి వుందని ఆ మేరకు అధికారులు నష్ట నివేదికలు అందించిన తరువాత వారికి కూడా నష్టపరిహారం అందచేస్తామన్నారు. వరదల వల్ల ఇళ్లు నష్టపోయిన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అర్హత మేరకు ఇళ్లను మంజూరు చేయడానికి సంబంధించి నోటీసులు అందచేసి నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందన్నారు. ప్రజలు, అధికారులు, మీడియా భాగస్వామ్యంతో జిల్లాలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోగలిగామన్నారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఎదుర్కొనేందుకు తమ అధికార యంత్రాంగం సిద్ధంగా వుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వసంతబాబు, డిపిఎం ఆనంద్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మనోహర్ మృతి పార్టీకి తీరని లోటు

**- మనోహర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం-ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ**

**- కంటతడి పెట్టిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

మనోహర్ మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, మాజీ జడ్పిటీసి,

మృతదేహాన్ని మోస్తున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

కటుంబసభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

**మడకశిర అక్టోబర్ 24 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మనోహర్ గురువారం తెల్లవారుజామున గుండె పోటుతో మరణించాడు. ఈనెల 11వ తేదీన మనోహర్‌కు గుండె నొప్పి రావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా ప్రథమచికిత్సల అనంతరం మెరుగైన వైద్య చికిత్సలకోసం అనంతపురంలోని సవేరా అసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్య చికిత్సలు నిర్వహించిన అనంతరం బెంగళూరుకు తరలించారు. అక్కడ 23వతేది బుధవారం వరకు వైద్య చికిత్సలు నిర్వహించారు. మనోహర్ ఆరోగ్య పరిస్థితి మరింత విషమంగా మారడంతో వీలుకాదని వైద్యులు తెలపడంతో పట్టణంలో స్వగృహానికి తిరిగి వచ్చామని కుటుంబీకులు తెలియజేశారు. తెల్లవారుజామున సుమారు 4 గంటల ప్రాంతంలో తుదిశ్వాస విడచారని వారు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మనోహర్ మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. వెను వెంటనే ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మడకశిరకు తరలివచ్చి మనోహర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపి బికె.పార్థసారథి, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తేదేపా రా ష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు మనోహర్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మనోహర్ తెలుగుదేశం పార్టీకి అత్యుత్తమ సేవలు అందించారని ఎన్నికల సమయంలో తేదేపా విజయానికి ఎంతో కృషి చేశారని, అతని మరణం పార్టీకి తీరని లోటని, అతను మరణించడాన్ని తాము జీర్ణించుకోలేకపోతున్నామని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అన్నారు. మనోహర్ కుటుంబాన్ని ఓదార్చి వారిని అన్ని విధాలుగా ఆదుకొంటామని, అన్ని రకాలుగా వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు మనోహర్ పాడేను మోసి అంతక్రియల్లో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పార్టీలకతీతంగా పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో మనోహర్ పార్థివదేహానికి నివాళులు అర్పించి అంతక్రియలకు హాజరయ్యారు.

# అపార్ కార్డుల పేరిట అక్రమ వసూళ్ళు

**- ప్రైవేటు వ్యక్తుల వద్ద స్కూల్ లాగిన్‌లు - ఇదేమని ప్రశ్నిస్తే హెచ్ఎం నిర్లక్ష్య వైఖరి**

**బుక్కపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థికి విద్యాప్రమాణాలను పెంపొందించేందుకు భారత ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ఆటో మెటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) కార్డును ప్రత్యేక 12 అంకెల గుర్తింపు వ్యవస్థను తీసుకువచ్చింది. ఈ అపార్ కార్డుల ద్వారా విద్యార్థుల అకడమిక్ పురోగతిని ట్రాక్‌చేయడానికి, వారి అభ్యసన ప్రమాణంలో వారి విద్యను మరింత సమర్థవంతంగా నిర్వహజంచడానికి సహాయపడే విద్యార్థులకోసం ఒక ప్రేత్యక ఐడిని సృష్టించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా డిజిటలైజేషన్, పర్సనలైజ్డ్ లెర్నింగ్, బడిబయట లేదా చదువుకి దూరంగా ఉన్న పిల్లలను తిరిగి పాఠశాలలకు తీసుకువచ్చి విద్యను సార్వత్రికం చయడం, విద్యార్థులు విద్యా మార్గాల్లో మరింత సమర్థవంతమైన కార్యక్రమం వీలు కల్పిచడం వంటి విస్తృత లక్ష్యాలకు ఇది మద్దతు నిస్తోంది. ఈ క్రమంలో ఆధార్ కార్డుల ద్వారా విద్యార్థుల వివరాలను నమోదు చేసేందుకు ప్రభుత్వం సమయత్తమైంది. ఈ మేరకు విద్యాశాఖ అధికారులకు ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి సత్వరం విద్యార్థుల యొక్క అపార్ కార్డుల నమోదు పూర్తి చేయాలని ఆదేశాలు జారీచేశారు. అయితే ఈ అవకాశాన్ని అదునుగా తీసుకున్న బుక్కపట్నం మండల కేంద్రంలో ప్రభుత్వ బాలిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఓ ప్రైవేటు వ్యక్తికి ఈ అపార్ కార్డులను నమోదు చేసే కాంట్రాక్ట్ ఇచ్చుకొని, పిల్లల తల్లిదండ్రులు ఆ వ్యక్తి వద్దకే వెళ్ళి తమ అపార్ కార్డులను నమోదు చేసుకోవాలని హుకుం జారీ చేసింది. ఈ మేరకు పాఠశాలకు చెంది వాట్సాప్ గ్రూపులో సైతం సందేశం పెట్టడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ కార్డులు తీసుకొని ఆ వ్యక్తి ఇంటి వద్దకు తమ పిల్లల అపార్ కార్డు నమోదుకు క్యూకట్టారు. ఇది గమనించిన ప్రభాతవార్త విలేకరి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాల్సిన అపార్ కార్డుల నమోదు ప్రైవేటు వ్యక్తుల వద్ద ఎలా నిర్వహిస్తారని ప్రధానోపాధ్యాయురాలు వనజాక్షిని ప్రశ్నించారు. దీంతో ఆమె ఒక్కసారిగి ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాకు పై అధికారుల నుండి ఒత్తడి ఉంది, మీరెవరూ మాకు అడగానికి? మా ఇష్టం వచ్చిన చోట చేయిస్తాం, మీకు దిక్కున్న చోట చెప్పుకోండంటూ రుసరుసలాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంతో విద్యార్థుల యొక్క వివరాల గోప్యంగా ఉంచి విద్యార్థులకు అపార్ కార్డులు ఉచితంగా అందించాల్సిన విద్యా శాఖ అధికారులు ప్రైవేటు వ్యక్తులతో లాలూచీ పడి ఒక్కోక్క విద్యార్థి నుండి రూ.30ల నుండి రూ.50ల వరకు అక్రమ వసూళ్ళకు పాల్పడుతుండడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి. విద్యార్థుల వ్యక్తిగత, అకాడమిక్ సమచారాం సురక్షితంగా, అధీకృత వినియోగదారుల ద్వారా మాత్రమే అందుబాటులో ఉండేలా వారి డేటాను సంరక్షించడానికి అపార్ పటిష్టమైన భద్రతా చర్యలతో నిర్మించబడాల్సి ఉండగా, విద్యార్థినుల యొక్క వ్యక్తి గత వివరాలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ఎలా ఇవ్వబూనారో సదరు హెచ్ఎంకే తెలియాలి? అంతే కాకుండా విద్యాశాఖకుసంబంధించి లాగిన్‌లు సైతం సదరు ప్రైవేటు వ్యక్తికి ఇవ్వడం శోచనీయం. ఇప్పటికే ఆడవారిపై అనేక అఘాయిత్యాలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థినులయొక్క వ్యక్తిగత వివరాలను ప్రైవేటు వ్యక్తుల ద్వారా చేయించడం ఎంత వరకు సబబని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇలాంటి అక్రమాలపై దృష్టి సారించి విద్యార్థుల అపార్ కార్డులను సురక్షితంగా, వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచి నమోదు చేయించాల్సిందిగా విద్యార్థినుల తల్లి దండ్రులు కోరుతున్నారు.




పాఠశాలకు చెందిన గ్రూపులో ప్రైవేటు వ్యక్తి వద్ద అపార్ కార్డులు చేయించాలంటూ పెట్టిన సందేశాలు దృశ్యం

### విచారణ చేయిస్తాను -ఎంఇఓ గోపాల్ నాయక్

"ఆపార్ కార్డుల ఆన్‌లైన్ ప్రక్రియ కొరకు ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం ఉండరాదు. బయటి వ్యక్తులు చేస్తున్న విషయం నాకు తెలియదు. పాఠశాల యొక్క లాగిన్‌లను బయటకు వ్యక్తులకు ఇవ్వడం జరుగదు. అలా జరిగి ఉంటే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటాం. బుక్కపట్నం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆపార్ కార్డులు బయట వ్యక్తులు చేస్తున్న విషయం నా దృష్టికి రాలేదు. శుక్రవారం దీనిపై విచారణ చేయిస్తా."

# రహదారుల నిర్మాణ పనులు అడ్డుకుంటే చర్యలు తప్పవు

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

హాజరైన సంబంధిత శాఖల అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయిజిల్లాలో జరుగుతున్న వివిధ జాతీయ రహదారుల పనులను ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకుంటే చర్యలు తప్పవని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌తో కలసి గ్రీన్‌ఫీల్ ఎక్స్‌ప్రెస్ హైవే, రైల్వేలైన్‌ల పురోగతులపై మిగతా 3లో...

# పిఎం సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలను మారుమూల గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో లీడ్ బ్యాంక్ మేనేజర్, వివిధ బ్యాంకు కో ఆర్డినేటర్లు, డిఆర్‌డిఎ, పంచాయతీ రాజ్, నాబార్డ్, ఫిషరీస్, పశుసంవర్థకశాల అధికారులతో ప్రత్యేక డిఎల్‌సిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 15 నుండి 2025 జనవరి 15 వరకు అమలవుతున్న ఈ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వాట్సాప్ గ్రూప్‌లో ఎల్‌డిఎంను యాడ్ చేయాలన్నారు. ఈ పథకాలకు సంబంధించి గ్రామాల్లో జిల్లా పంచాయతీ అధికారి ద్వారా పంచాయతీ సెక్రటరీలను, వ్యవసాయ శాఖకు సంబంధించిన అగ్రికల్చర్ అసిస్టెంట్‌లను కూడా వినియోగించుకోవాలని ఎల్‌డిఎంకు కలెక్టర్ సూచించారు. డిఆర్‌డిఎ ద్వారా స్వయం సహాయక సంఘాల వారిని కూడా ఈ పథకాల్లో భాగస్వాములు చేయాలన్నారు. జిల్లాలో నవంబర్ 19లోగా మీకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా వివిధ బ్యాంకు కో ఆర్డినేటర్స్, సంబంధిత అధికారులు నివేదికలు రూపొందించుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఇప్పటి వరకు ఈ పథకాలు చేరని మిగతా 3లో...

02ATP27_02ATP27.qxd 24-10-2024 PM 10:16 Page 1



## రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌కు విద్యార్థి ఎంపిక

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్త్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఉదయ్ కుమార్ రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనుటకు అర్హత సాధించారు. నిన్నటి రోజు అనగా22వ తారీఖున అనంతపురం పట్టణంలోని ఆర్డిటి నిన్నటి రోజు అనగా 22వ తారీఖున అనంతపురం పట్టణంలోని ఆర్ నిన్నటి రోజు అనగా 22వ తారీఖున అనంతపురం పట్టణంలోని ఆర్డిటి హాకీ స్టేడియంలో నిర్వహించిన సెలక్షన్లలో విద్యార్థి ప్రతిభను గుర్తించి జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని, ఇవి విద్యార్థి నవంబర్ రెండవ తారీఖు నుంచి నెల్లూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ చల్లా కిరణ్ చౌదరి తెలియజేశారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రిబాయి, ఎస్ఎంసి చైర్మన్, అన్నపూర్ణమ్మ, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, హర్షం వెలబుచ్చారు. రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో మంచి ప్రజలను కనబరిచి జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక కావాలని ఆశాభావాన్ని వ్యక్త పరిచారు.

## బిఎ ఫైనల్ ఇయర్ విద్యార్థులు రెండవ రోజు కృషి విజ్ఞాన కేంద్రంలో క్షేత్రస్థాయి పర్యటన

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

అవగాహన కల్పిస్తున్న శాస్త్ర వేత్తలు

ఎన్ విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కళ్యాణదుర్గం బిఎ ఫైనల్ ఇయర్ విద్యార్థులు కృషి విజ్ఞన కేంద్రంలో రెండవ రోజు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రైతులతో ముఖాముఖి, కూరగాయలు సస్య సంరక్షణపైన డాక్టర్ యుగంధర్ ఉద్యాన పంటల శాస్త్ర వేత్త విద్యార్థులకు వివరించారు. అదే విధంగా కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఇ.చెంద్రాయుడు విద్యార్థులకు వ్యవసాయంలో ఉండే ఆధునిక పద్ధతులు గురించి రైతులకు ఏ విధంగా అవగాహన కల్పిస్తారో వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.చెనరాయుడు, అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం.వి.శేషయ్య, డాక్టర్ శ్రీధర్, డా.ఎం.మల్లికార్జున్, శాస్త్రవేత (సేద్య), డా.ఈ.శిరీష, శాస్త్రవేత్త (సస్య రక్షణ), డా.వి.యుగంధర్, శాస్త్రవేత్త (ఉద్యాన విభాగం), డా.ఎం.హరని, శాస్త్రవేత్త(పశువిభాగం) విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భైరవానితిప్ప సచివాలయం రికార్డులను పరిశీలించిన ఎంపిడీఓ నందకిశోర్

బ్రహ్మసముద్రం అక్టోబర్ 24 ప్రభాతవార్త,

సచివాలయ రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడీఓ

మండలంలోని భైరవానితిప్ప సచివాలయంను గురువారం ఎంపిడీఓ నందకిశోర్ సర్పంచ్ శెట్టిగారి మంజునాథ,పంఛాయితీ కార్యదర్శి అనీల్‌తో కలిసి రికార్డులను పరిశీలించారు.సర్పంచ్ పిర్యాదు మేరకు సచివాలయ సిబ్బంది హాజరులో అలసత్వం వహిస్తున్నారని సర్పంచ్ ఇచ్చిన పిర్యాదుమేరకు సచివాలయ సిబ్బందిలో సమావేశం నిర్వహించి రికార్డులను పరిశీలించారు.అనంతరం సిబ్బంది క్రమం తప్పకుండా హాజరై ప్రజల సమస్యలు తీర్చాలని అన్నారు.అనంతరం పాఠశాలలో విధ్యార్థుల మధ్యహ్నబోజనంను పరిశీలించి భోజనం చేశారు.

## వేపులపర్తి నుండి రాయదుర్గం దారిని పరిశీలించిన కన్వినర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం అక్టోబర్ 24 ప్రభాతవార్త,

రహదారిని పరిశీలిస్తున్న కన్వినర్ శ్రీరాములు

మండలంలోని భైరవానితిప్ప ప్రాజెక్టుకు వరదనీరు చేసి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో నీటిని అధికారులు దిగువకు ట్రస్ట్ గేట్లద్వారా వదలగా వేపులపర్తి నుండి రాయదుర్గంవెళ్ళె వెదావతినదిలో దారి నీటి ప్రవాహానికి కోతకు గురౌతున్న రోడ్డును గురువారం తెదేపా మండల కన్వినర్ పాలబండ్ల శ్రీరాములు,మాజి ఎంపిపి భర్త వన్నూరుస్వామి, కోనాపురం సర్పంచ్ భర్త మల్లికార్జున కార్యకర్తలతో కలిసి కోతకు గురైన బ్రిడ్జిని పరిశీలించారు.

## ఇచ్చిన మాట నిలపెట్టుకున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం రూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

రోడ్లను పరిశీలిస్తున్న అధికారులు తదితరులు

ఎమ్మెల్యే అమిలినేని ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం మున్సిపాలిటి పరిధిలోని ఒంటిమిద్ది గ్రామం ఒక కాలనీ నందు వాటర్ పైప్లైన్, సిసి రోడ్డు వేపిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీసబ్ ప్లాన్ కింద నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగింది. పై పనులను కార్యరూపం దాల్చేలా మున్సిపల్ కమీషనర్ వంశీకృష్ణ బార్గవతో పైప్‌లైన్ సిసిరోడ్డు పనులు మొదలు పెట్టాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో పరిశీలించిన కౌన్సిలర్ వెంకటేశులు, నాయకులు తలారి సత్యనారాయణ మరియు మున్సిపల్ ఏఈ మున్సిపల్ సిబ్బంది పరిశీలించడం జరిగింది.

## సైబర్ క్రైమ్ అరికట్టడంలో యువత పాత్ర...

డి. హిరేహాళ్, 24 అక్టోబర్, ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

సైబర్ క్రైమ్ అరికట్టడంలో యువత పాత్ర కీలకమని ఎస్సై గురుప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గురుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సైబర్ క్రైమ్ అరికట్టంలో యువత మరియు విద్యార్థులు ఎలా అప్రమత్తంగా ఉండాలి అనే విషయం గురించి గురుప్రసాద్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం రామంజినమ్మ, ఉపాధ్యాయులు నాగరాజు, సుబ్బారావు, రమేష్, హనుమంతప్ప, ప్రసన్నలక్ష్మీ, రామలక్ష్మీ, భార్గవి పాల్గొన్నారు.

## వేదావతి హగిరి ఉధృతంగా ప్రవహిస్తుంది ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### - తహాసీల్దార్ ఫణికుమార్

కణేకల్లు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్న అధికారులు

కణేకల్లు మండలంలో మాల్యం దగ్గర గల వేదావతి హగిరి ఉధృతంగా ప్రవహిస్తున్నడడం వలన నది వద్దకు ప్రజలు ఎవరూ వెళ్లరాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహాసీల్దార్ ఫణికుమార్ కణేకల్లు, మాల్యం తదితర గ్రామాల ప్రజలకు సూచించారు. రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండలంలోని బైరవాణి తిప్ప ప్రాజెక్టులోకి కర్ణాటక నుండి నీరు భారీగా వచ్చి చేరుతుండడంతో గురువారం మూడు గేట్లను వేదావతి హగిరి నదికి వదిలారు దీనివలన నీరు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంది కాబట్టి మాల్యం, కణేకల్లు రహదారి వేదావతి హగిరి మీదుగా ఉండేది ఈ రోడ్డును ఇరువైపులా ముళ్లకంపలను వేసి రోడ్డును పూర్తిగా తహాసీల్దార్ మూసి వేయించారు. ప్రజలు ఎవరూ ఈ రోడ్డు నందు రాకపోకలు నడప రాదని, కొద్దిగా లేట్ అయినా సరే చెరువు కట్ట రోడ్డుపైనే వెళ్లాలని ప్రజలకు సూచించారు. ఏదైనా క్లిష్టమైన సమస్య ఏర్పడినప్పుడు గ్రామాల్లోని విఆర్ఏలు గానీ, విఆర్ఓకి గానీ తహాసీల్దార్‌కి సమాచారాన్ని అందించాలని ఆయన తెలిపారు.

## విద్యార్థుల కోసం ముళ్ల చెట్లు తొలగింపు

కణేకల్లు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

జేసిబి సహాయంతో ముళ్ల కంపలను తొలగిస్తున్న ఎన్డీఏ కూటిమి నాయకులు

మండలంలోని ఆదిగానపల్లి-కొత్తపల్లికి పోయే రహదారి ఇరువైపులా ముళ్ల కంపచెట్లు పెరిగి రోడ్డు కనపడకుండా పోయింది. ఈ గ్రామాలకు ఆటో రావాలన్నా ఇబ్బందిగా తయారైంది. ఈ రహదారి విద్యార్థులు చదువు కోసం కణేకల్లు, రాయదుర్గం పోవాలంటే దారి ఇబ్బంది వలన విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతూ ఉండేవారు. ఎన్డీఏ కూమిటి ఆధ్వర్యంలో ఆదిగానపల్లి సర్పంచ్ రుద్రముని, బిజేవైఎం మండలాధ్యక్షుడు తిప్పారెడ్డి, బిజెపి మాజీ అధ్యక్షులు కే.తిప్పేస్వామి సొంత నిధఉలతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లకంపలను తొలగించారు. అనంతపురం ఆర్టీసి రీజనల్ మేనేజర్‌కు రచ్చు మర్రి, ఆదిగానిపల్లి, కొత్తపల్లి మీదుగా కణేకల్లుకు బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించారు. స్పందించిన ఆర్ఎం రోడ్డుకి ఇరువైపులా ఉన్న ముళ్లకంపలను తొలగించి గఉంతలకు మట్టితోలే విధంగా సర్పంచ్ చర్యలు తీసుకోవాలని సూచించారు. నవంబర్ 10వ తేదీ నుండి మీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తానని ఆర్ఎం హామీ ఇచ్చారు. ఆ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గురువారం ఆదిగానిపల్లి, కొత్తపల్లి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లకంప చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. దీనికి ఆ గ్రామస్థులు విద్యార్థులు ఎన్డీఏ కుటుంబ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ రుద్రముని, బిజేవైఎం మండల అధ్యక్షులు తిప్పారెడ్డి, ఏపి మాజీ అధ్యక్షులు కే.తిప్పేస్వామి, టిడిపి నాయకులు నాగరాజు, నాగార్జున, రామాంజినేయులు, ఆంజినేయులు, లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.

## వినతులు ఇస్తె సమస్యలు పరిష్కరిస్తాం

డి.హిరేహాళ్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

గ్రామ సభలో రైతులకు వివరాలు తెలియపరుస్తున్న విఆర్వో..

భూముల రీ సర్వేలో చోటు చేసు కున్న వ్యత్యాసాలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు నిర్వహి స్తున్నామని వినతులు ఇస్తే సమస్యలు పరిష్కరిస్తామని తహాసీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. గురువారం డి. హిరేహాళ్ మండల కేంద్రంలో ఆయన సర్వే ఏడి రుప్లానాయక్, డినిజనల్ సర్వేయర్ సూర్యనారాయణ రెడ్డిలతో కలిసి సర్పంచ్ లక్ష్మీ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభను నిర్వహించారు. ఈ సభలో గ్రామంలో గతంలో నిర్వహించిన భూమి రీ సర్వేలో చోటు చేసుకున్న భూమి హెచ్చుతగ్గుల విషయమై నష్టపోయిన అన్నదాతలు వినతుల ద్వారా తమ దృష్టికి తెస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించే విధానంపై వీఆర్వో వినయ్ కుమర్ రెడ్డి గ్రామ సభలో రైతులకు వివరించారు. ఈ నేపథ్యంలో తహాసీల్దార్ గ్రామ సభలో మాట్లాడుతూ రీ సర్వేలో భూమి కోల్పోయిన రైతులు ఎన్ని సెంటున్న కోల్పోయారో వినతి పత్రాల్లో తెలియపరుస్తూ తమకు వినతి పత్రాలు అందించాలని ఆయన తెలిపారు. రైతులు అందించిన విద్యార్థుల మేరకు క్షేత్రస్థాయిలో తమ సిబ్బంది చేత పరిశీలన చేయించి ఆ సమసస్యను పరిష్కరిస్తామని అన్నదాతలు దిగులు చెందాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు భరోసా కల్పించారు. ఈ గ్రామ సభకు ఉపసర్పంచ్ కరిడి మల్లికార్జున, తేదేపా జిల్లా ఉపాధ్యక్షులు నాగల్లి రాజు, రైతులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి వైకాపా మండల కన్వీనర్ రూ.50 వేలు అందజేత

మండల కన్వీనర్‌ను సన్మానిస్తున్న పాత్రికేయులు

లేపాక్షి, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో పాత్రికేయులు నిర్మిస్తున్న లేపాక్షి ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి వైకాపా మండల కన్వీనర్ నారాయణస్వామి 50,016 రూపాయలను అందచేశారు. ఇటీవల పాత్రికేయులు లేపాక్షిలో ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి అవరసమైన పనులు చేపట్టారు. ఇప్పటికే ప్రెస్‌క్లబ్ నిర్మాణ స్థలాన్ని గత రెండు రోజులుగా శుభ్రం చేయడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మండలంలోని ప్రజాప్రతినిధులు ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందచేస్తున్నారు. ఇందులో భాగంగా చోళసముద్రం గ్రామానికి చెందిన వైసిపి మండల కన్వీనర్ నారాణయస్వామి, ఎంపిపి వెంకటరత్నమ్మలు ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి గురువారం లేపాక్షి మండల పాత్రికేయులకు 50,016 రూపాయలను అందచేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ లేపాక్షిలో ఏర్పాటు చేస్తున్న ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి తనవంతు మరింత ఆర్థిక సహకారం అందచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి 16 వేల రూపాయలు, చోళసముద్రం జయచంద్ర 5 వేల రూపాయలను అందచేశారు.

## కళ్యాణదుర్గంలో వివాదాస్పదమైన బళ్లారి రోడ్డులోని దినేష్ మద్యం దుకాణం

-మద్యం దుకాణం ముందు ఇరువర్గాల వాదోపవాదాల-ఘర్షణ-దినేష్ వర్గీయుల ధర్నా -సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున చొరవతో సద్దుమణిగిన వివాదం

కళ్యాణదుర్గం, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మద్యం దుకాణం ముందు ధర్నా చేస్తున్న లాటరీ విజేత దినేష్ వర్గీయులు

డిఎస్‌పి కార్యాలయం ముందు గుమిగూడిన టిడిపి నాయకులు,ప్రత్యర్థి వర్గీయులు

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పనిచేసిన కార్యకర్తలకు మద్యం దుకాణాల ద్వారా ఉపాధి కల్పించాలనే సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే సురేంద్ర బాబు సొంత నిధులు వెచ్చింది 75 మద్యం దుకాణాలకు కార్యకర్తల పేరున రూ.1.50కోట్లతో టెండర్లు వేసారు. ఇలాంటి సందర్భంలో మరెవరూ టెండర్లు దాఖలు చేయవద్దన్న విజ్ఞప్తిని సోషియల్ మీడియాలో ప్రచారం చేసారు. అయితే తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్లు లాటరీలో కళ్యాణదుర్గం పట్టణంలోని ఒక దుకాణం పట్టణంలో ఒక హోటల్ నిర్వహిస్తున్న దినేష్ అనే వ్యక్తికి లక్కిలాటరీ తగిలింది. అయితే ఈ దుకాణాన్ని కూడా రాజీ మార్గంలో వాటాలు సర్దుబాటు చేసుకుని టిడిపి కార్యకర్తలకు కూడా అదాయం కల్గించేలా ఒక ఒప్పందానికి వచ్చారు. ఈ నేపథ్యంలో వారం రోజుల క్రితం బళ్లారి రోడ్డు దినేష్ పేరున మద్యం దుకాణం ఏర్పాటు అయింది. ఇందులో దినేష్ సుమారు 7లక్షల వ్యయంతో మద్యం సరుకును తెచ్చి దుకాణంలో ఉంచారు.దీనికితోడు టిడిపి వారు కూడా మరో రూ.30లక్షల మద్యం సరుకును దుకాణానికి తెచ్చారు. రోజులు గడుస్తున్నా ఒప్పందం మేరకు వాటాల్లో ఒక అంగీకారం, ఒప్పందం కుదరలేదు. దీంతో దినేష్ వర్గీయులు కొందరు మద్యం దుకాణాన్ని స్వయంగా నిర్వహించుకునేలా దినేష్‌కు సూచించడంతో పాటు ఉరవకొండ ప్రాంతానికి చెందిన వారు, కళ్యాణదుర్గంలోని మరికొంతమంది తోడుగా నిలిచారు.ఈ నేపథ్యంలో తన పేరున ఉన్న మద్యం దుకాణంలోకి వెళ్లేందుకు దినేష్ ప్రయత్నించిన సందర్భంలో దుకాణంలో ఉన్న టిడిపి వర్గీయులు దుకాణం లోపలికి రాకుండా అడ్డుకోవడంతో దినేష్ వర్గీయులతో వాదోపవాదాలు చోటు చేసుకోవడం, చివరకు ధర్నాకు దారితీసింది. ఒక వర్గం ఎమ్మెల్యే అనుకూలంగా, మరొకవర్గం వ్యతిరేకంగా నినాదాలతో చాలాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. ఒక దశలో కొట్టుకున్నట్లుగా కూడా సమాచారం. ఈ సంఘటనంతా డిఎస్‌పి కార్యాలయ సమీపంలోనే జరగడం విశేషం కావడంతో చివరకు పోలీసులు రంగప్రవేశం చేయడంతో పాటు, టిడిపిలో సీనియర్, పెద్దాయన మోరేపల్లి మల్లికార్జున దృష్టికి వెళ్లడంతో అయన హుటాహుటిన డిఎస్‌పి కార్యాలయానికి వెళ్లి ఇరువర్గాలకు నచ్చజెప్పి సర్దుబాటు చేయడంతో ఘర్షణ కాస్త సద్దుమణిగింది.ఈ నేపథ్యంలో లక్కి డ్రా విజేత దినేష్-టిడిపి వర్గీయుల మధ్య పంచాయతీ పరిష్కారాన్ని రేపటికి వాయిదా వేసారు.ఈ వివాదం మరే ఘర్షణకు దారితీయకుండా లక్కి డ్రా విజేత దినేష్‌ను రాత్రి చీకటి పడేదాకా డిఎస్‌పి కార్యాలయంలోనే ఉంచుకున్నారు. రేపు ఎలాంటి పరిస్థితులు నెలకొంటాయో వేచి చూడాల్సి ఉంది. ప్రజల్లో అనతికాలంలోనే ఎంతో మంచిపేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కార్యకర్తలకు మంచి చేయాలనుకుని చేసిన మద్యం దుకాణాల వ్యవహారం ఇలా మలుపులు తిరిగి ఎమ్మెల్యేకు కూడా తలనొప్పిగా మారుతున్న వైనం చర్చనీయాంశం అవుతోంది.

## నాయిబ్రాహ్మణుల ర్యాలీ

హిందూపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త

దేవస్థానం కమిటీల్లో నాయిబ్రాహ్మణులకు చోటు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే బాలకృష్ణ ఫోటోలతో కూడిన బ్యానర్ చేతపట్టుకుని ర్యాలీ చేసిన అనంతరం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు డిఇ రమేష్, సంఘం కన్వీనర్ నాగరాజు, నరసింహారెడ్డి, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

కంబదూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త

సచివాలయంకు తాళం వేస్తున్న దృశ్యం

కంబదూరులో లాడ్జిగా మారిన సచివాలయం అనే కథనం తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో గురువారం ప్రచురితమైంది. ఈ కథనానికి మండల పరిషత్ అధికారులు స్పందించారు. ఈ మేరకు ఇన్‌చార్జ్ ఎంపిడిఓ జయచంద్ర ఆదేశాలతో కంబదూరు పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర సచివాలయ తలుపులకు మరమ్మత్తు పనులు చేయించి తాళాలు వేశారు. అదే విధంగా సచివాలయాన్ని శుభ్ర పరిచారు. సచివాలయం పరిసర ప్రాంతాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా పోలీసులకు సమాచారం అందిస్తామని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ జయచంద్ర మీడియాకు తెలిపారు.

## నేటి నుండి పశుగణన కార్యక్రమం

పుట్టపర్తి (కల్చరల్), అక్టోబర్ 24, ప్రభాతవార్త

శ్రీసత్యసాయిజిల్లాలో పశుగణన కార్యక్రమాన్ని శుక్రవారం నుండి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలిపారు. 21వ అఖిలభారత పశుగణనకు సంబంధించి గోడపత్రికలను,బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచల పుస్తకాలను జిల్లా కలెక్టర్ గురువారం స్థానిక కలెక్టరేట్‌లో వీడియోకాన్ఫరెన్స్ హాలు నందు రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి వీడియోకాన్ఫరెన్స్ అనంతరం పశుసంవర్ధక శాఖ జెడితో కలసి వీటిని ఆవిష్కరించారు. భారతదేశమంతా 21వ పశుగణనను అక్టోబర్ 25 నుండి 2025 ఫిబ్రవరి వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, జిల్లాలో పాడి రైతులుకొన్ని లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామని, ప్రతి కుటుంబాన్ని సందర్శించిపశుగణన చేసేలా చర్యలు తీసుకోవాలని, పశుగణన పూర్తి చేసినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపుకు కుడివైపు ఎగువ మూలలో స్టిక్కర్లు ఉంచుతారన్నారు. ఈ పశుగణన ద్వారా పశులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలతో పాటు వివిధ రకాల కోళ్ళు, పక్షులతో సహా 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరించడంజరుగుతుందన్నారు. ఈ గణన ప్రక్రియ పశుసంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిస్తుందన్నారు.

పశుగణన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లాకలెక్టర్, సంబంధిత అధికారులు

## బోరంపల్లిలో రూ.26లక్షలతో 36 ఉపాధి హామీ పనులపై గ్రామసభలో సమీక్ష

-సామాజిక తనిఖీ అధికారి లక్ష్మిదేవి గ్రామసభలో నివేదిక సమర్పణ

-రికార్డుల నిర్వహణలో లోటుపాట్లపై చర్చ

బోరంపల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామంలో గురువారం గ్రామ సచివాలయంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీపై గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గృహ నిర్మాణ శాఖ డిఇఇ విజయభాస్కర్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించగా, సర్పంచు వంకాశోభారాణి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సామాజిక తనిఖీలో వెలుగు చేసిన అంశాలపై సామాజిక తనిఖీ అధికారి లక్ష్మిదేవి గత సంవత్సరం ఏప్రిల్-23 నుండి మార్చి-24 వరకూ సాగిన ఉపాధి హామీ పనులపై సుదీర్ఘ నివేదిక సమర్పించారు. ఈ నివేదికలో రికార్డుల నిర్వహణ నిబంధనల మేరకు నిర్వహించలేదని స్పష్టం చేసారు. మస్టర్‌లో ఒకే వ్యక్తి సంతకాలు ఉన్నాయని, ఫారంపాండ్లలో కొలతల్లో స్వల్ప వ్యత్యాసాలు ఉన్నాయని, సంబందిత అధికారులు పర్యవేక్షణ చేసినట్లుగా రికార్డుల్లో లేదని,పని జరిగిన తీరుకు అనుగుణంగా ఫోటోలు రికార్డుల్లో లేవని, బిల్లులు కూడా పాస్ అర్డర్ లేకుండానే పాస్ చేసినట్లుగాగ గుర్తించామన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం సాంకేతిక అధికారి రామచంద్రారెడ్డి వివరణ ఇస్తూ పనులు జరిగిన 18 నెలల తరువాత సామాజిక తనిఖీ చేయడం వల్ల వర్షాలకు పారంపాండ్లలాంటి పనుల్లో మట్టి పూడుకుపోయే అవకాశం ఉంటుందని, కొలతల్లో తేడాలకు అదే కారణం కావచ్చని అన్నారు. మస్టర్లలో సంతకాలు రాని వారి పేర్లు ఎవరైనా ఒక్కరే చేసి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. అయితే ఉపాధి హామీ పనుల్లో చేసిన పనులకు కూలీలందరికీ గిట్టుబాటు అయ్యేందుకు కొలతల్లో కొంత సర్దుబాటు చేసి ఉండవచ్చని పేర్కొన్నారు.అయితే కూలీలకు కూలి డబ్బులు చెల్లించడంలో ఎలాంటి అవకతవకలు జరుగలేదని స్పష్టం చేసారు.కాగా గ్రామీణ ఉపాధి హామి పథకం కేంద్ర ప్రభుత్వ పథకమని, కూలిలు ఎంత ఎక్కువగా సద్వినియోగం చేసుకుంటే గ్రామంలో ఎక్కువ అభివృద్ధి జరుగుతుందనే వాస్తవాన్ని గ్రామస్థులు,ఉపాధి హామీ కూలీలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు మల్లికార్జున మారెన్న,శర్మస్‌వలి, రంగారెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పంటల బీమాకు ప్రీమియంపై రైతులకు అవగాహన కల్పించండి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, వ్యవసాయశాఖ అధికారులు

పుట్టపర్తి (కలెక్టరేట్), అక్టోబర్ 24, ప్రభాతవార్త

పంటల బీమాకు సంబంధించి రైతులే ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, ఈ విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో రాష్ట్ర రాజధాని అమరావతి నుండి వీక్షణ సమావేశం నిర్వహించారు. శ్రీసత్యసాయి జిల్లా తరఫున స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పంటల బీమా పథకానికి రైతులే ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, డిసెంబర్ 15వ తేదిలోగా పంటల బీమానమోదు ప్ర క్రియ ముగించాలన్నారు. సిఎస్‌సి సెంటర్ లేదా సచివాలయాలకు వచ్చి రైతులు తమ ప్రీమియంమొత్తాన్ని చెల్లించవచ్చని, సిసి ఆర్‌సి కార్డుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు అవగాహన కల్పించడంలో నిర్లిప్తత ఉండరాదని, ప్రచార కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలకు టాటా సంస్థ సహకారం ఉంటుందన్నారు. పంటల బీమా పథకానికి రైతులు స్వచ్ఛంధంగా వచ్చిప్రీమియం మొత్తం చెల్లించవచ్చని, మండల, గ్రామ స్థాయిలోవారానికి ఒక సారి సమావేశాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, పశుసంవర్ధ

03ATP24_03ATP24.qxd 24-10-2024 PM 11:24 Page 1



# పెన్నానది ఆక్రమణల సర్వేపై నివేదిక అందజేయండి

## - విఆర్ఓ సర్వేయర్లను ఆదేశించిన తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి

జాతీయ రహదారి బ్రిడ్జిపై నుంచి పెన్నానది ఆక్రమణలను పరిశీలిస్తున్న గుంతకల్లు ఆర్డిఓ శ్రీనివాస్

విఆర్ఓలు సచివాలయ సర్వేయర్లతో సమావేశమైన తహశీల్దార్ శ్రీధరమూర్తి

పామిడి, అక్టోబర్ 24 ప్రభాతవార్త

పెన్నానది పరివాహక ప్రాంతంలోని ఆక్రమణలపై సర్వే చేసి త్వరి తగ తిన నివేదికలను అందజేయాలని విఆర్ఓ, సచివాలయ సర్వేయర్లను తహ శీల్దారు శ్రీధరమూర్తి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు గుంతకల్లు ఆర్డిఓ శ్రీనివాస్ పామిడి మండలం పెన్నానది పరివాహక ప్రాంతాల్లో శ్రీభోగేశ్వ రస్వామి దేవాల యం వద్ద నదిలోని ఆక్రమణలను స్వయంగా పరి శీలించిన నేపథ్యంలో విఆర్ఓలు సచివా లయ సర్వేయర్లతో సమా వేశాన్ని నిర్వహించిన తహ శీల్దార్ శ్రీధరమూర్తి ఆక్రమణలపై సర్వే చేసి నివేదికలను అందజే యాలని ఆదేశించటం ప్రాధాన్యతను సంత రించుకుంది. పెన్నానది పరివాహక ప్రాంతంలోని ఆక్రమ ణలపై సర్వే చేసి ఎవరెంత ఆక్రమించారో గుర్తించి ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ యాక్టు కింద చర్యలు చేపట్టాలని గుంతకల్లు ఆర్డిఓ శ్రీనివాస్ స్పష్టం చేసినట్లు తహశీల్దార్ శ్రీధరమూర్తి తెలియజేశారు.

ఈక్రమం లో విఆం ఓలు సచివాలయ సర్వేయర్ల విధి విధానాలను నిర్దేశించిన ఆయన పిఆర్ఓ ఎస్ పిటిష న్లకు తక్షణమే అటెండ్ అ ఎ ా ్వ ల ని కాలయాపన చేస్తూ చివరి వరకు ఉంచుకోరాదన్నారు. పెన్నానది పరి వాహక ప్రాంతంలోని ఆక్రమణలను గుర్తించ టంలో భాగంగా విఆర్ఓలు సచివాలయ సర్వేయర్లను ఆరు టిములుగా విభ జించిన ఆయన సర్వే చేసి తక్షణమే నివేదికలు అందజేయాలని ఉత్తర్వులు ఇచ్చారు.

# బాల్యవివాహాల పై అవగాహన కార్యక్రమం

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 24 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని కస్తూరిబాయి బాలికల వసతి గృహం నందు బాల్యవివాహాల,గర్భస్థ లింగ నిర్ధారణ,అయోడైజ్డ్ ఉప్పు ఈ మూడు కార్యక్రమాల పైన ప్రత్యేక డాక్టర్ కీర్తి ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ డాక్టర్ కీర్తి మాట్ల డుతూ బాల్యవివాహాలు చేయడం వలన ఎన్నో ఆనర్థాలు కలుగు తాయ న్నారు.18 సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు వివాహాలు చేసుకూడదని అలాగే పిల్లలు స్వశక్తి మీద ఏదో ఒక ఉపాదిని సంపాదించిన తర్వాత వివా హాలు చేసుకోవడం మంచిదని తెలియజేశారు. బాల్యవివాహాలు చేసుకోవడం వలన వెంటనే అంగవైకల్యంతో పిల్లలు పుట్టే అవకాశం కూడ ఉందని తెలి పారు.గర్భసంచి దానికి సంబందించిన అవయవాలు ఎదుగుదల కూడ సరిగ్గా ఉండదన్నారు.అనంతరం గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పైన మాట్లడుతూ ఆడపిల్ల పుట్టడానికి తల్లి బాధ్యతరాలు కాదని తండ్రికి సంబందించిన ఎక్స్,వై,క్రోమోజోముల మీద ఆదారపడి ఉంటుందన్నారు. గర్భస్థ పిండం స్త్రీ అని తెలియగానే గర్భిణీ3 స్త్రీ హత్యకు పాల్పడుతూ తమకే కాక సమాజానికి కూడ ఎందరో ద్రోహం చేస్తు న్నారు. పుట్టబోయే శిశువు ఆడ అయినా,మగ అయి నా అందుకు కారణం మగవారే వైద్య పరంగా ఇది నిజంమన్నారు. ఆడపల్లి అని తెలియగానే గర్భస్రా వం చేయించు కుంటున్నారు. మ నం

అవగాహన సదస్సులో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది

తినేఆహారం లో అయోడిన్ ఉన్న ఉప్పు తప్పక వాడాలన్నారు. అయోడిన్ ఉప్పు వాడడం వల్ల శరీరం నందు హార్మోన్ల సమ తు ల్యత లోపించి అధిక ఒత్తుడు ల తో మానసిక ఆర్యోం లోపిం చడ ం థైరాయిడ్ గ్రంధి వాపు పిల ్లలకు చురుకు దనం తగ్గుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో మండల సామాజిక ఆరోగ్య కార్యకర్త మోహన్ రావు, ధనుంజయ్య,కేజీబీవి ప్రిన్సిపాల్ నాగవేణి,ఆరో గ్యసిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి నేలకొరిగిన పంటలు

## - చేతికొచ్చిన పంటలు నేలపాలవ్వటంతో రైతుల కనీటి పర్యంతం

దెబ్బతిన్న వరిపంటను చూపిస్తున్న రైతు

పామిడి, అక్టోబర్ 24 ప్రభాతవార్త

పామిడిలో బుధవారం కురి సిన భారీ వర్షానికి పలు చోట్ల చేతికొచ్చిన పంటలు నేలపా లవ్వటంతో రైతులు కన్నీటి పర్య ంతం చెందుతున్నారు. వ్యవ సాయ రంగాన్ని నమ్ముకుని ప్రతి ఏటా రుణాలు చేసి పంటలు సా గు చేసుకుంటుండతంతో అతి వృష్టి, అనావృష్టి ప్రతిసారి మమ్మల్ని కృంగ దీస్తుందని రైతులు వాపోతు న్నారు. ప్రస్తుత తరుణంలోనూ వరుణ దేవుడిని నమ్ముకుని పంటలను సాగు చేశామని చేతికొచ్చే కళాకళలాడుతున్న పంటలను చూసి ఈసారి దిగుబడులు అధజకంగా వస్తా యని ఆశతో ఎదురు చూస్తున్న నేప థ్యంలో అకాల వర్షా లు మమ్మల్ని నట్టేట ముంచు తాయను కోలేదని ఆవేదన చెందు తున్నా రు. ఎద్దులపల్లి రోడ్డులోని మహాదేవయ్యకాలనీ సమీపంలో ఐదెకరాల పొలా న్ని కౌలుకు తీసుకుని అప్పు చేసి వరి పంటను సాగు చేసు కున్నానని భారీ వర్షానికి చేతికొచ్చిన పంట నెలకొరిగి తీవ్ర నష్టాన్ని మిగల్చటంతో దిక్కుతోచని స్థితి నెలకొందని రైతు నెలకొరిగిన పంటను చూపి స్తూ కన్నీటి పర్యంతం చెందుతుండటం పలువురిని కలచివేసింది. వ్యవ సాయ అధికా రులు అకాల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదించి మమ్మల్ని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పంటల సస్యరక్షణపై శిక్షణ

శిక్షణ ఇస్తున్న అత్యా పిడి, ఏఓలు

పామిడి, అక్టోబర్ 24 ప్రభాతవార్త

పట్టణంలోని రైతు సేవా కేం ద్రంలో ఆర్ఎస్‌కె క్షేత్రస్థాయి సిబ్బ ందికి గురువారం పంటల సస్య రక్షణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. క్రాప్ లైఫ్ సిస్టమ్ అనే ఆన్‌లైన్ యాప్ యొక్క ప్రాము ఖ్యత అప్లికేషన్ ఉపయోగి ంచటం ఎలా అనే అంశాలపై ఆత్మా పిడి మద్దిలేటి తెలియజేశారు. వేరు శనగ పత్తి కంది ఇతరత్ర పంటల్లో వచ్చే చీడపీడలు పురుగుల కారణంగా కలిగే నష్టాలు, వాటిని గుర్తించటం వంటి అంశాలను ప్రయో గాత్మకంగా వివరించారు. మం డల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ఏఈఓ శ్రీనివాసరావు, డిఆర్సి ఏఈఓ ప్రసాద్, విఏఏలు, విహెచ్ ఏలు, విఎస్ఓలు, ఎంపీఈఓలు శ్రీకాంత్, చందన, రామాంజినేయులు, ఆదినారాయణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రామాల్లో పశుగణన

బుక్కరాయసముద్రం అక్టోబర్ 24 ప్రభాతవార్త

నేటి నుండి బుక్కరాయసముద్రం ,నార్పల మండలాల్లో పశుగణన చేపుడు తున్నట్లు బుక్కరాయసముద్రం మండల పశువైద్యాదికారి రత్నకుమార్ తెలిపారు.ఈ సందర్భంగ ఆయన విలేకర్లతో మాట్లడుతూ నేటి నుండి గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి పశుగణన చేపడుతామన్నారు.ప్రతి 5 సంవ త్సరాలకు ఒకసారి అఖిల భారత స్థాయి లో పశుగణన చేపట్టడం జరుగు తున్నారు.ఇలా చేయడం వలన మన గ్రామాల్లో పశు సంపద గొర్రెలు,కోళ్ల సంఖ్య ఎంత ఉందనేది తద్వారా పాడి మాంసం గ్రుడ్లు ఉత్పత్తి ఎంత ఉంది అనేది తద్వారా తెలుస్తుందన్నారు.రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు గురించి ప్రణాళికలను సిద్ధంచేస్తారు.ఈ రెండు మండలాల్లోని రైతులు ప్రజాప్రతినిధులు గ్రామ స్థాయి అదికారులు అందరూ మా సిబ్బందికి సహకరించాలన్నారు.

# నేడు నగరంలో ఎమ్మెల్యే భరత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

బళ్లారి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

బళ్లారి, అక్టోబర్24, ప్రభాతవార్త; స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారంనాడు జరగనున్నట్లు, ఈ సందర్భంలో నగరంలో వివిధ వార్డుల్లో భరతరెడ్డి అభిమా నులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విస్తృతంగా పాల్గొని వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే అభిమానులు తెలిపారు. నగరంలోని శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో తొలుత ప్రత్యేక పూజలు చేసి నారా భరత్‌రెడ్డి దేవీ దర్శనం చేసుకుంటారు. అనంతరం తన తండ్రి నారా సూర్యనారాయణరెడ్డి ఆశీర్వాదం తీసుకుంటారు. అనంతరం మహానగరపాలికె కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు బట్టల వితరణ, తన అధికార కార్యాలయం విజయీభవలో చేస్తారు. 10;45 గంటలకు మహానగరపాలికె ఆధ్వర్యంలో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల వితరణ, హవంబావిలో అభిమానులచే జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు ఏపీఎంసీ ఆవరణలోని గణేష్‌గుడి వద్ద అభిమానుల సంఘంచే జన్మదిన వేడుకల్లో పాల్గొని కేకు కట్ చేయడం జరుగుతుంది. అనంతరం దళారివర్తకుల సంఘంచే నారా భరత్‌రెడ్డికి సన్మా న స్వీకారం ఉంటుంది. మధ్యాహ్నం 1;30 గంటలకు బాపూజీనగర్ అభిమానులచే జన్మదిన ఆచరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు శ్రీరామ్‌పురం కాలనీ అభిమాన సంఘంచే ఏర్పాటైన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. నగరంలోని కాకర్లతోట, లారీ టర్మినల్స్, తాళూరు రోడ్డులోని నాగప్పకట్ట, మిల్లర్‌పేట, రేడియో పార్కు, ఇర్షాద్‌ఆలీబాబా దర్గాలో ప్రార్థనలు, జన్మదినోత్సవం ఆచరణ, కౌల్‌బజార్ అభిమానులచే జన్మదిన ఆచరణ కార్యక్రమంలో పాల్గొంటారు.

# రాష్ట్ర హాకీ జట్టుకు ఎంపికైన సనప హైస్కూల్ విద్యార్థులు

రాష్ట్ర హాకీ జట్టుకు ఎంపికైన సనప విద్యార్థులు

ఆత్మకూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త

అనంతపురం ఆర్డీటి క్రీడా ప్రాంగణంలో జరిగిన అండర్ 14,అండర్ 17 హాకీ సెలక్షన్‌లో సనప హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు పి.డి గట్టు నాగరాజు తెలి పారు.ఈ సందర్భంగా ఆయ న మాటా డుతూ అండర్-14 జట్టు కు బాలికలు సాయికీర్తన, తేజ, స్టాండ్ బాయ్‌గా యా మిని,అండర్-14కు బాలురు సికిందర్, అండర్-17 జట్టుకు బాలికలు షర్మిళ, సంధ్య, నవనీత, బాలురు హర్ష,రాష్ట్ర స్థాయి హాకీ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు.రాష్ట్ర హాకీ జట్టుకు ఎంపికైనా విద్యార్థులను హైస్కూల్ హెడ్‌మా స్టర్ సుధా, ఎంఈఓ నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు గట్టు నాగరాజు, రమణారెడ్డి, ప్రభాకర్, మురళి, మదన్మోహ న్, ఆచారి, అనురాధ, చంద్రకళ, లలిత, హరిత, కవిత, అరుణ,రాజేశ్వ రి ,మైత్రి,గ్రామ ప్రజలు విద్యార్థులను అభినందించారు.

# ఆర్డిటి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం

బాలిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

కూడేరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త

కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంలో ఆర్డిటి పాఠశాలలో గురువారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ము ందు విద్యార్థులు ర్యాలీ ద్వారా గ్రామ పుర వీధుల్లో ఊరేగింపుగా తిరిగారు. ఈ సందర్భంగా విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ సాఫియా బేగం, రీజ నల్ డైరెక్టర్ కృష్ణవేణి, ఏటిఎల్ నల్లపరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాలికల అభ్యున్నతికి పాటుపడా లని వారి హక్కులను రక్షించేలా కృషి చేయాలన్నారు. బాలికలపై జరుగు తు న్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను రక్షించేలా కృ షి చేయాలన్నారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని పేర్కొన్నారు. తదనంతరం పాఠశాలలో బాలి కలకు స్వీట్లు పంచుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంత వెంకటరావ్, సచివాలయ మహిళా పోలీస్‌మౌనిక, విద్యార్థినిల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# .రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

## - తహశీల్దారు సాకే బ్రహ్మయ్య

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు సాకే బ్రహ్మయ్య

శింగనమల, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండల పరిధిలో రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో రా ష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ గ్రామ సభలు నిర్వ హిస్తున్నట్లు తహశీల్దారు సాకే బ్రహ్మయ్య తెలిపారు. గురువా రం మండల పరిధిలోని నిదన వాడ గ్రామంలో గ్రామ సభ నిరహించారు. ఈ సందర్భం గా రైతులు, భూయజమా ను లు ఏవైనా సమస్యలు ఉంటే అర్జీ రూపంలో తమకు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ స్టీఫెన్ వరకుమార్, ఆర్ఐ హనుమాన్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ వెంకట రామిరెడ్డి, సర్వేయర్లు, విఆర్ఓలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రూరల్ సిఐ ఎన్.శేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

అనంతపురం రూరల్,అక్టోబర్24ప్రభాతవార్త: అనంత రూరల్ మండల నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్‌ను పామురాయి టిడిపి నాయకులు రాయల్ విశ్వనాథ్, రాము, శ్రీనివా సులు,సాయి, సుబ్బారావులు సిఐ శేఖర్‌ను ఆయన ఛాంబర్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సిఐ ఎన్. శేఖర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పామురాయి టిడిపి నాయకులు.

# మరణంలోనూ వీడని స్నేహబంధం

నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

శింగనమల, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని శోధనఎ ల్లి గ్రామ ంలో ఇద్దరు స్నేహి తులు బైక్‌లో వెళ్తుం డగా యాక్సిడెంట్ జరిగింది. ఇద్దరు అక్కడి కక్కడే మరణించడం గ్రామ ంలో తీవ్ర విషాధం నింపిందని పట్నం నగేష్ చిన్నదా నపురం సుధాకర్ తెలిపారు. ప్రమాద సంఘటన వివరాలు తెలుసుకొని జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో వారి మృత దేహాలను సందర్శించి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. అట్టి రమణ, పేట నాగేశ్వర్‌రెడ్డి మంచి స్నేహితులు, బంధువులు స్నేహితులు మిత్రులందరికీ కూడా చాలా బాధ కరమైన విషయం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన టిడిపి నాయకులు పట్నం నగేష్, బోయ సుధాకర్, మృతుల కుటుంబానికి ఆ దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు.

# రోడ్డుకు ఇరువైపులా కంప చెట్ల తొలగింపు

## : ఎంపిడిఓ నిర్మలాకుమారి

కంప చెట్ల తొలగింపును పరిశీలిస్తున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, అక్టోబర్ 24 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బండారు శ్రాణిశ్రీ ఆదేశాల మేరకు గురువారం మం డల కేంద్రంలోని మరువకొమ్మ వద్ద నుంచి గోవిందరాయునిపేట గ్రామం వదరకు రోడ్డుకు ఇరు వైపులా పెరిగిన చెట్లను తొలగిస్తు న్నట్లు ఎంపిడిఓ నిర్మలాకు మారి గ్రామ సర్పంచు నాగమునెమ్మ తెలిపారు. వర్షాలకు విపరీతంగా పెరిగి రోడ్డు కు అడ్డంగా వెలసిన కంప చెట్లను తొలగిస్తుండటంతో గ్రామస్తులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి వెంక టలక్ష్మి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతులకు నివాళులు అర్పించిన ఆలూరు సాంబశివారెడ్డి

రైతులు నాగేశ్వర్‌రెడ్డి, అట్టె రమణ (ఫైల్‌ఫోటో)

మృతి చెందిన వారికి నివాళులు అర్పిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, అక్టోబర్ 24 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో పోతురాజు కాలువ వద్ద మృతి చెందిన రైతులు పేట నాగేశ్వర్‌రెడ్డి, అట్టె రమణ మృతదేహాలను గురువారం జిల్లా కేంద్రంలోని ప్ర భుత్వ ఆసుపత్రిలో వైఎస్ఆర్ సిపి జిల్లా నాయకులు ఆలూరు సాంబశివా రెడ్డి సందర్శించి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్ర మాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో సో దనపల్లి గ్రామానికి చెందిన రైతుల మృతిపట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవున్ని ప్రార్థించారు. ఆయన వెం ట నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు, బొమ్మన శ్రీరామిరె డ్డి, భాస్కర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శివయ్య, తరిమెల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 27 నుంచి లోయర్ గ్రేడ్ టిటిసి పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

టిటిసి లోయర్ గ్రేడ్ థియేరీ పరీక్ష-2024 ఈ నెల 27న ఉదయం 11: 00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు మధ్యాహ్నం 2 :00 నుంచి 3:00 వరకు, మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 వరకు పరీక్షలు మూడు సెక్షన్‌లో నిర్వహించడం జరుగుతుందన్ని జిల్లా విద్యాశాఖ అధికారి బి.వరలక్ష్మి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

# రహదారుల నిర్మాణ పనులు అడ్డుకుంటే చర్యలు తప్పవు

( మొదటి పేజీ తరువాయి ) సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇదివరకే భూసేకరణ చేసిన నేపథ్యంలో ఏవైనా సమస్యఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిహారం చెల్లింపు విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగరాదని, కోర్టు కేసులపై దృష్టి సారించి పరిష్కార మార్గాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగేనిర్మాణపు పనులు, భూ నష్టపరిహారంనకుసంబంధించి నేషనల్ హైవే, రైల్వేశాఖ అధికారులకు తగినంత సమన్వయ సహకారాలు అందించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

అవసరమైన చోట తొలగించే ప్రక్రియ కొరకు నోటీలు ముందుగా జారీ చేసి చర్యలు తీసుకోవాలని, అక్టోబర్ 31లోపు పెండింగ్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ఆదేశించారు. ఈ నెల చివరిలోగా ఎక్కడైతే ఖాళీగా ఉన్న రోడ్డుకు పోయే ప్రభుత్వ పట్టాభూముల సమస్యలను నేషల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వవారికి భూమిని అప్పగించే విధంగా సంబంధిత ఆర్‌డిఓలు, తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.నేషనల్ హైవే 716 ప్యాకేజీ బి.కొత్తపల్లి, గోరంట్లకు సంబంధించి రెడ్డివారిపల్లి రైతులకు వీనంత త్వరగా నష్టపరిహారం అందించాలని ఆర్‌డిఓ, తహశీల్దార్‌లను ఆదేశించారు. వివిధ ప్రాంతాలలోప్రభుత్వానికి పంపుతున్న నివేదికల్లో వాస్తవ విషయాలను సక్రమంగా సమర్పించాలని, స్మశాన వాటికలకుప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్‌డిఓ సువర్ణ, పెనుకొండ ఆర్‌డిఓ ఆనంద్, కదిరి ఆర్‌డిఓ శర్మ, ధర్మవరం ఆర్‌డిఓ మహేష్, సంబంధిత తహశీల్దార్లు, భూసేకరణ విభాగం సునీల్, అసిస్టెంట్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

# పిఎం సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

( మొదటి పేజీ తరువాయి ) గ్రామాల ప్రజలను గుర్తించి వారికి ఈ రెండు పథకాలు వంద శాతం పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. జిల్లాలో వున్న 30 బ్యాంకులకు సంబంధించిన నోడల్ ఆఫీసర్ ఒక్కొక్క బ్యాంకు నుండి ఒక్కొక్కరు మాత్రమే వుండేవిధంగా వాట్సాఫ్ గ్రూప్ తయారు చేయాలన్నారు. గతంలో జరిగిన డిఎల్‌డిసి సమావేశంలో సిఎస్ఆర్‌లో భాగంగా కొన్ని గ్రామాల్లో తాగునీటి ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసే విధంగా బ్యాంకులను కోరడం జరిగింది. ఇది ప్రజలకు లాభం చేకూరే విధంగా వుంటుందని, తాగునీటి ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన పథకం అర్హత 18-50 సంవత్సరాలు, సేవింగ్స్ బ్యాంకు ఖాతాతో ప్రీమియం 436 సంవత్సరానికి చెల్లించాలని, బీమా మొత్తం 2 లక్షల (మరణ ప్రయోజనం) వర్తిస్తుందని తెలిపారు. ప్రమాద బీమా అర్హత 18-70 సంవత్సరాలు సేవింగ్స్ బ్యాంకు ఖాతాతో ప్రీమియం 20 సంవత్సరానికి మొత్తం 2 లక్షల (ప్రమాద మరణం/వైకల్యం)వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ మద్దతు గల బ్యాంకుల ద్వారా సాధారణ నమోదు ప్రక్రియ పొదుపు ఖాతా నుండి ప్రీమియం యొక్క ఆటో డెబిట్ చేసుకో వచ్చన్నారు. అకాల మరణం లేదా వైకల్యం సంభవించినప్పుడు కుటుంబాలకు ఆర్థిక రక్షణ పొదుపు, ఆర్థిక లాభం చేకూరే విధంగా వుంటుందన్నారు. సమావేశం అనంతరం లీడ్ డిస్ట్రిక్ ఆఫీస్ అనంతపురం వారి ఆధ్వర్యంలో జిల్లాలో గ్రామస్థాయి జనసురక్ష కార్యక్రమం, కేంద్ర ప్రభుత్వం బీమా పథకాలకు సంబధించి పోస్టర్లను కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం నరసింహారావు, డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య, ఫిషరీష్ డిడి శ్రీనివాస్‌నాయక్, నాబార్ డిడిఎం అనురాధ, పశుసంవర్థకశాఖ అధికారులు, పంచాయతీరాజ్‌శాఖ అధికారలు, వివిధ బ్యాంకు కో ఆర్డినేటర్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, KOLIME FAIZUN (Old Name) Residing at D.No. 11-289-A, VALISAB ROAD, KADIRI TOWN, SRI SATYA SAI DISTRICT, AP-515591. do hereby declare that I have changed my name From KOLIME FAIZUN (Old Name) to **SHAICK FAIZUNNISA** (New Name) hence forth my name being called as **SHAICK FAIZUNNISA** for all purposes W/o SHAICK MOHAMMED ABDUL WAHID.

04ATP24_04ATP24.qxd 24-10-2024 PM 11:06 Page 1



# ఇళ్ల నిర్మాణాలలో అవినీతికి పాల్పడిన వారిని వదిలేది లేదు

## రాక్రీట్‌తోపాటు మిగిలిన సంస్థలపై విచారణ జరుగుతోంది - అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్లు అందించాలి - వంకల పరిధిలో ఇళ్లు నిర్మించుకున్న వారి పరిస్థితి ఏంటి - వారికి శాశ్వత పరిష్కారం చూపించలేమా..? పరిటాల సునీత

రాప్తాడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త

పేదల ఇళ్ల నిర్మాణాల పేరుతో గత ఐదేళ్లలో అవినీతికి పాల్పడిన వారిని వదిలేది లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ అధికారులు తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గృహ నిర్మాణ పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ ఎంత వరకు జరిగింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన బి.ఎల్.సి.హౌసింగ్ కార్యక్రమం గురించి ఆరా తీశారు. ఎన్టీఆర్ హౌసింగ్ కింద 2016 నుంచి 2019 వరకు పెండింగ్‌లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్‌లో సర్వే చేయటం, 2021 నుంచి 2024 వరకు మంజూరై పూర్తయినవి, ఇంకా పనులు జరుగుతున్నవి, మొదలుకానివి వాటి గురించి వివరాలు అడిగారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో జరిగిన దోపిడీ గురించి ప్రదానంగా ప్రస్తావించారు. ఆల మూరు, రాచానపల్లి కాలనీలలో రాక్రీట్ సంస్థ ఇళ్లు నిర్మించేలా అనుమతులు ఇచ్చారని, కానీ ప్రకాష్‌రెడ్డికి చెందిన ఆ సంస్థ అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడిందన్నారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందన్నారు. అనంతపురం శివారు కాలనీలలో ఇళ్లు లేని పేదలకు కాకుండా కార్లలో వచ్చే వారికి, వైకాపా నాయకులు, కార్యకర్తలకు, బినామీలకు ఇళ్లు ఇచ్చారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ప్రతి గ్రామంలో కాలనీలో ఇళ్లు పొందిన లబ్దిదారులలో చాలా మంది వాటిని అమ్ముకున్నారని మొత్తం అన్ని అంశాల మీద సమగ్రంగా విచారణ చేయాలని అధికారులకు ఆదేశించారు. మరోవైపు పండమేరు వంక, నడిమివంకలో పట్టాలు లేకుండా ఇళ్లు నిర్మించుకున్న వారి పరిస్థితి ఏంటి..? వారికి సహాయం చేయడానికి ఇతర మార్గాలు ఉన్నాయా..? పండమేరు వంక సరిహద్దులు గుర్తించే అవకాశం ఉందా ..? లే అవుట్లలో లబ్దిదారులకు ఎంత స్థలం కేటాయించారు. వంటి అంశాల గురించి అధికారులతో చర్చించారు. భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారి, మీరు నష్టపోతున్నారని వీరికి కచ్చితంగా శాశ్వత పరిష్కారం చూపే విధంగా హౌసింగ్, రెవెన్యూ అధికారులు చొరవ చూపాలన్నారు. అసలు ఇలాంటి చోట ఎవరు పట్టాలిచ్చారు. ఇక్కడ స్థలాలు విక్రయాలు చేసింది ఎవరు అన్న అంశాలపై కూడా విచారణ చేయాలన్నారు. ఇందులో ఎవరు ఉన్నా ఉపేక్షించకుండా చర్యలు తీసుకునే విధంగా.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

పరిటాల సునీతతో అధికారులు, నాయకులు

**కొడిమి జర్నలిస్టు కాలనీలో జరుగుతున్న వివాదంపై విచారణ చేయండి :** ఈ సమావేశంలో కొడిమి జర్నలిస్ట్ కాలనీకి సంబంధజంచిన అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఇక్కడ ఎంత మందికి పట్టాలిచ్చారు..? ఎంత మంది నివాసంలో ఉన్నారు..? ఇళ్లు నిర్మించుకుంటున్న వారు ఎవరు..? ఇందులో జర్నలిస్టులు ఎంతమంది..? వంటి సమగ్రమైన వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారుల ప్రమేయం కూడా లేకుండా ఇళ్ల పట్టాలు ఇస్తామని ఇతరులు ప్రకటించడం ఏంటని, అలాగే ఇళ్ల నిర్మాణాలు జరగడం ఏంటని ప్రశ్నించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలతోపాటు ఇళ్ల నిర్మాణాలు జరిగే అవకాశాలను చూడాలన్నారు.

# అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు ఉండకూడదు

## - వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి - అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

అనంతపురం అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. తన కార్యాలయంలో విద్యుత్, మున్సిపల్, ఎన్‌హెచ్‌పిఆర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరంతోపాటు నాలుగు పంచాయితీల పరిధిలో విద్యుత్ సమస్యలు గురించి చర్చించారు. తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటం, కొన్ని కాలనీల్లో విద్యుత్ తీగలు కింద వరకు ఉండటం వంటి అంశాలపై ఫిర్యాదులు వస్తున్నాయని వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. అలాగే వేసవి కాలం వస్తున్న నేపథ్యంలో లోడ్ ఎక్కువగా ఉంటుందని, అందుకనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఉండాలని సూచించారు. అలాగే విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. స్థలంతోపాటు ఇతర అనుమతులు వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. స్థలం కేటాయింపు ఇతర అంశాల్లో మున్సిపాలిటీ, విద్యుత్‌శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. చిన్నచిన్న పరిశ్రమలు ఉన్న చోట విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎలక్ట్రికల్ ఈఈ జెవి.రమేష్, ఎన్‌హెచ్‌పిఆర్ ఏఈ సుజిత, అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, టిపిఓ శిరీష, మున్సిపల్ అధికారులు శ్రీనివాసులు, విద్యుత్ అధికారులు శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తిరుపతిగా పేరుగాంచిన కొత్తపాళ్యం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం

## దివ్య క్షేత్రంగా పేరొందిన శ్రీవేంకటేశ్వరుని దేవాలయం

మడకశిర, అక్టోబర్ 24 ప్రభాతవార్త; మడకశిర నియోజకవర్గం రోళ్ల మండలంలోని కొత్తపాళ్యం గ్రామంలో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం కొత్త తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి గా పేరుగాంచారు. ఈ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నిత్య పూజలతో దివ్యక్షేత్రంగా ప్రసిద్ధివెందింది. మడకశిర పట్టణానికి సుమారు 18 కిలోమీటర్ల దూరంలో వెలసిన ఈ కొత్త తిరుపతి ఎంతో పవిత్రతను చాటుకొంటూ ప్రఖ్యాతి చెందింది. కొత్తపాళ్యం నివాసి జి.గోవిందరాజులు సొంత నిధులతో 2009లో ఈదేవాలయ నిర్మాణాన్ని మిత్రుల సహకారంతో శ్రావణమాసంలో ప్రారంభించారు. ఆదేవదేవుని ఆశీర్వాదాలతో శరవేగంగా దేవాలయ నిర్మాణం పనులు జరిగి 2013 మే నెలలో పూర్తయిందని ఆయన తెలిపారు. ఇక అప్పటినుండి ఆ దేవాలయంలో నిత్య పూజలు జరుగుతూ దిన దినాభివృద్ధి చెందుతూ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొంది. ఈదేవాలయంలో ఆషాడమాసంలో వచ్చే తొలి ఏకాదశి రోజున చాలా ప్రత్యేకమైన పూజలను నిర్వహిస్తారు. మార్గశిర మాసంలో వచ్చే ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) రోజున ఉత్తరద్వారం గుండా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకొంటే ఎన్నో జన్మల పుణ్యమని భక్తుల విశ్వాసం. ఆరోజున ఉత్తరద్వారం గుండా స్వామి వారిని దర్శనం చేసుకొనుటకు తెల్లవారుజామునుండే భక్తులు వేచియుంటారు. ఈదేవాయానికి చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండే కాక కర్నాటక, తమిళనాడు నుండి కూడా అనేక మంది భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేకంగా పూజలను జరిపిస్తుంటారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా కొత్త తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి ప్రఖ్యాతిగాంచారు. కోరిన కోర్కెలు తీరిన తరువాత భక్తులు మొక్కు బడులు చెల్లిస్తుంటారు. ఈదేవాలయం నిర్మించినప్పటినుండి ప్రతి సంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేకంగా పూజలను నిర్వహిస్తుంటారు. ప్రతి శుక్ర, శని వారాలలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేకంగా పూజలను నిర్వహిస్తుంటారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు జి.గోవిందరాజులు దేవాలయ నిర్మాణంతో పాటు కళ్యాణమంటపాన్ని కూడా నిర్మించారు. ఈ కళ్యాణ మంటపంలో నామ కరణాలు, పెళ్లిళ్లు, శ్రీమంతాలు వంటి శుభకార్యాలు జరుపుకొనుటకు అత్యంత సౌకర్యంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకను శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఎంతో ఇష్టమైన ధనుర్మాసంలో మరియు శ్రావణమాసంలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాద వినియోగం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. ఇక్కడికి స్వామివారిని దర్శించుకోడానికి వచ్చిన ప్రతి భక్తుడు వారి వారి కోరికలను కోరుకోవడం కోరికలు తీరిన తరువాత మొక్కుబడులను చెల్లించి పూజలను జరిపించడం ఈదేవాలయ ప్రత్యేకతకు నిదర్శనం. అవకాశం ఉన్నపుడు ప్రతి భక్తుడు స్వామివారిని దర్శించుకొంటూ వారి జన్మను సార్థకం చేసుకొంటున్నాడు. ఈదేవాలయం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం భక్తుల సందర్శనంతో నిత్యపూజలతో ఎంతో శోభాయమానంగా విరాజిల్లుతోంది. అవకాశం దొరికితే మనం కూడా కొత్త తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకొందాం జన్మను సార్థకం చేసుకొందాం.

శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్

శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం

దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు జి.గోవిందరాజులు

# కనగానపల్లి చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, ఎమ్మెల్యే పరిటాల సునీత

కనగానపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రెడ్డివారికుంట చెరువు గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్ట తెగిపోయి దిగువన ఉన్న పంట పొలాల్లో నీళ్లు చేరడంతో పంటలు నీటి పోయి రైతులకు భారీ నష్టం వాటిల్లింది. కాగా గురువారం జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెగిపోయిన చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. దిగువనున్న మునిగిపోయిన పొంటపొలాలలను సైతం పరిశీలించారు. కలెక్టర్ టిఎస్ చేతన్ వర్షాలకు దెబ్బతిన్న వరి పంట రైతులతో మాట్లాడారు. నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అలాగే చెరువుకు మరమ్మత్తుకు అయ్యే ఖర్చును అంచనా వేసి నివేదికలు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత చెరువు మరమ్మత్తు కోసం 50 లక్షలు రూపాయలను మంజూరు చేయాలని కలెక్టర్ టిఎస్ చేతన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్‌డిఓ మహేష్, జలవనరుల శాఖ ఎస్ఈ విశ్వనాథ్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, మండల ఇరిగేషన్ ఏఈ మురళీ, మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమారి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కనగానపల్లి చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, ఎమ్మెల్యే పరిటాల సునీత

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రాప్తాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు

రాప్తాడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 జిల్లా జట్టుకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది అని పిడి కేశవమూర్తి అన్నారు. ఎంపికైన విద్యార్థులు నవ్యశ్రీ, కీర్తన, భవిత, హేమలత, దుర్గారెవంత్, అండర్ -1 త్రోబాల్ జిల్లా ఖోఖో జట్టుకు అనూజ, అండర్-17 హాండ్ బాల్ జట్టుకు లోకరాజు, అండర్-14 హ్యాండ్ బాల్ జిల్లా జట్టుకు చాణక్య ఎంపిక కావడం జరిగిందని పాఠశాల పిడిలు బి.రాజశేఖర్‌రెడ్డి, ఎన్.కేశవమూర్తి తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపిక అయి రాష్ట్రస్థాయిలో ఆడడంపట్ల ప్రధానోపాధ్యాయులు సాంబశివ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రాప్తాడు ఉన్నత పాఠశాల అభ్యర్థులు

# అనంతపురం డీఈవో వరలక్ష్మి బదిలీ

## అనేక ఆరోపణలు, అడ్మినిస్ట్రేషన్ రాకపోవడమే కారణం - డీఈవోపై జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఫిర్యాదు - నూతన డీఈవోగా ప్రసాద్ బాబు నియామకం - జీవోను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) బి.వరలక్ష్మిని చిత్తూరు జిల్లాకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం జీవోను విడుదల చేసింది. నూతన డీఈవోగా అన్నమయ్య జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడిగా పనిచేస్తున్న ఎం.ప్రసాద్ బాబును నియామించారు. నూతన డీఈవో అతి త్వరలో జాయిన్ కానున్నట్లు సమాచారం.

**అనంతపురం డీఈవో బదిలీకి అనేక కారణాలు :** ఈ ఎడాది ఫిబ్రవరి పదో తేదీ అనంతపురం డీఈవోగా బి.వరలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. అప్పుడు ఆర్జేడీగా ఉన్న రాఘవరెడ్డి గత ఎడాది టెన్త్ స్పాట్ వాల్యూషన్‌లో ఎంఈవోలు రవినాయక్, క్రిష్ణయ్య, గురుప్రసాద్, ఓబుళపతిలను ఎలాంటి కారణం లేకుండా ఏకపక్షంగా, తన సొంత నిర్ణయంతో స్పాట్ వాల్యూషన్ విధులు నుంచి రిలీవ్ చేశారు. వారిని నిబంధనల ప్రకారంగానే నియామించుకున్నామని ఏసి చెబుతున్నప్పటికీ ఆయన మాటలను, నిబంధనలను ఆర్జేడీ పట్టించుకోకుండా రిలీవ్ చేయించారు. కానీ అప్పుడు డీఈవో వారిని నిబంధనల ప్రకారంగానే నియామించుకున్నామని ఆర్జేడికి చెప్పకుండా తనకే మి సంబంధం లేనట్లు వ్యవహరించిన తీరుపై ఎంఈవోలు అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతే కాకుండా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులతో ఆదివారం, రెండో శనివారం, సెలవు రోజుల్లో కూడా పనిచేయించుకుంటూ, మిగిలిన రోజుల్లో కూడా రాత్రి వరకు పనిచేయించుకోవడంతో ఉద్యోగులు డీఈవో తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఒక మహిళా ఉద్యోగి తన నూతన గృహప్రవేశం కోసం మూడు రోజులు సెలవు కావాలని డీఈవోను అడిగితే...మూడు రోజులు ఎందుకు, సగం రోజు సెలవు చాలులే అని చెప్పినట్లు తెలిసింది. అంతే కాకుండా తనకు నాన్న తప్ప ఎవరు లేరని, ఆయనకు అన్ని నేనే చూసుకోవాలని, విధుల ముగిసిన తర్వాత వెళ్తానని ఆ ఉద్యోగి డీఈవోకు చెబితే...తనకు కూడా ఎవరు లేరని, తాను కూడా నీ మాదిరిగా ఒంటరి మహిళానేనని, కనీసం తాను మహిళా అని మరిచిపోయి దురుసుగా ప్రవర్తించిందని ఆ ఉద్యోగి కన్నీరు పెట్టుకున్నారు. ఇలాంటి ఘటనలు జిల్లా కార్యాలయంలో చాలానే జరిగాయి. అంతే కాకుండా ఇటీవల అనంతపురం జిల్లా సమగ్రశిక్ష నుంచి సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్‌ను, ఇద్దరు క్కర్లులను రిప్యాట్రేషన్ చేశారు. ఆ క్లర్కులను రిప్యాట్రేషన్ చేయడానికి కలెక్టర్ అనుమతి అవసరం లేదు. తానే రిప్యాట్రేషన్ చేయవచ్చు. కానీ తాను ఏ పని చేసినా తనకు మట్టి అంటకూడదనే ఉద్దేశ్యంతో కలెక్టర్ అనుమతి తీసుకోవడం గమనార్హం. ఇక రిప్యాట్రేషన్ అయిన వారికి పోస్టింగులు ఇవ్వకుండా నెల రోజులు పాటు ఖాళీగా కూర్చోబెట్టి, ఆ తర్వాత ఇద్దరికి నిబంధనలకు విరుద్దంగా, ఇతరులకు నిబంధనల ప్రకారంగా పోస్టింగ్ ఆర్డర్లను ఇప్పించడం జరిగింది. ఆ నెల రోజులు జీతం ఏ విధంగా, ఎక్కడి నుంచి మంజూరు చేస్తారో ఆ డీఈవోకే తెలియాలి. సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్స్‌ను రిప్యాట్రేషన్ చేసిన తర్వాత వెంటనే నోటిఫికేషన్ ఇచారు. కానీ నెల తర్వాత దర ఖాస్తుల పరిశీలన, మరొక నెల తర్వాత ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆ ఇంటర్వ్యూలు నిర్వహించి కూడా 25 రోజులు అవుతున్నప్పటికీ నేటికీ పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వపోవడంతో సమగ్రశిక్షలో గత మూడు నెలలుగా ఆయా విభాగాల్లో పాలన ఎక్కడికక్కడే ఆగిపోయింది. అంతే కాకుండా డీఈవో, ప్రస్తుత ఏపీసీలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని సాక్షాత్తూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, విద్యాశాఖ రాష్ట్ర అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆ విచారణ ఇంకా కొనసాగుతోంది. విచారణ నివేదికను వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్‌కు అందజే యనున్నట్లు విచారణ అధికారి, వయోజన విద్యాశాఖ డీడీ ఆంజినేయులు తెలిపారు. అంతే కాకుండా ఎదైనా సమస్య, పనిమీద ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు డీఈవోకు ఫోన్ చేస్తే కావాలనే తప్పించుకోవడానికి అనేక ప్రయత్నాలు చేశారనే ఆరోపణలు వినపడుతున్నాయి. అంతే కాకుండా సమగ్రశిక్ష ఏపీసీగా ఎస్సీడీ ఒక సారి, జిల్లా కలెక్టర్ ఒక సారి డీఈవోకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తే వారి ఆదేశాలను పాటించకుండా మరొకరికి అప్పగించేలా ఫైల్ పెట్టి బేఖాతర్ చేయడం జరిగింది. అంతే కాకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల జిల్లా అధికారులు మొక్కలు నాటితే...కానీ డీఈవో మాత్రం ఎక్కడైనా మొక్కలు నాటవచ్చు. సమగ్రశిక్షలో అప్పటి ఏపీసీగా ఉన్న జెడ్పీ సీఈవో మైఖోమ్ నదియా మొక్కలు నాటారు. మొక్కలు నాటడానికి డీఈవోను పిలిచినప్పటికీ ...డీఈవో తప్పించుకోవడానికి తమకు సొంత భవనం లేదని చెప్పుకురావడం గమనార్హం. అలాగే సమగ్రశిక్ష ఏపీవోపై విచారణ చేసి దాదాపు నాలుగు నెలలు అవుతోంది. కానీ ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకవడం గమనార్హం.ఇలాంటి విచారణలు చాలా పెండింగ్‌లోనే ఉన్నాయి. డీఈవో తన సొంత ఊరు అయిన కడప జిల్లాకు బదిలీ కోసం గత మూడు నెలలుగా ప్రయత్నాలు చేశారు. అక్కడి కూడా డీఈవోకు వ్యతిరేఖం రావడంతోనే చిత్తూరు జిల్లాకు బదిలీ చేసినట్లు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు. డీఈవో బదిలీకి విధుల పట్ల నిర్లక్ష్యం, అడ్మినిస్ట్రేషన్‌పై సరైన అవగాహన లేకపోవడం, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం, ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్ చేయడమే కారణం అని పలు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

బదిలీ అయిన డీఈవో వరలక్ష్మి

నూతన డీఈవో ప్రసాద్ బాబు

# .ప్రజల ఆరోగ్యం విషయంలో పార్టీలు, రాజకీయాలు చూడం

## - నియోజకవర్గంలో మరో 7 మందికి సిఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సాయం - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ, ప్రజల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా స్పందిస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఇవాళ ఏడు మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 12 లక్షల రూపాయలు అందించారు. వివిధ ఆరోగ్య కారణాలతో ఆపరేషన్లు చేయించుకుని, ఆర్థికంగా కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఈ సాయం అందించారు. లబ్దిదారులు చెక్కులు తీసుకున్న తర్వాత ఎమ్మెల్యే దగ్గుపాటికి వారు కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ విషయంలోనే కాకుండా ప్రజలకు మంచి చేసే ఏ విషయంలోనూ రాజకీయాలు, పార్టీలు చూడటం లేదని తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ చాలా సానుకూలంగా ఉన్నారని అన్నారు. వారి వద్దకు ఏ అంశం తీసుకెళ్లినా, వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఈ నాలుగు నెలల కాలంలోనే 35 లోల రూపాయలు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించినట్లు వివరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని దగ్గుపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ జనబలం బాబా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు, దత్తాత్రేయ ఆలయం చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగు యువత నాయకుడు జోగి రాజేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు చేపలహరి, శిరిసాల రాంబాబు, కడియాల కొండన్న తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# Iవ తరగతి నుంచే హిందీ భాషను ఒక పాఠ్యాంశంగా చేర్చాలి

## - మంత్రులను, అధికారులను విన్నవించిన ఎస్.గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

.తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత నారాచంద్రబాబునాయుడు మెగా డిఎస్సీ నిర్వహణకు మొదటి సంతకం చేయడం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడే పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఆధారంగా మిగతా సబ్జెక్టుల ఉపాధ్యాయులు సమానంగా వుండే విధంగా హిందీ ఉపాధ్యాయుల నియామకాలను జరపాలని, రాష్ట్రంఓలని ఒక్క మెడల్ స్కూల్స్‌లో కూడా ఇంత వరకు ఒక్క పిజిటి హిందీ పోస్టు కూడా భర్తీ చేయ లేదని, చాలా వెల్ఫేర్ స్కూల్స్‌లో పిజిటి హిందీ పోస్టులు లేవని, రాష్ట్రంలో చాలా ఇంటర్, డిగ్రీ కళాశాలలో హిందీ అధ్యాపకుడు లేనందున ఇంటర్, డిగ్రీలలో, ఇంటర్‌మిడియెట్ స్థాయిలో దేశ అధికార భాష హందీని విద్యార్థులు చదివే అవకాశమే లేకుండా పోయిందని, దేశ అధికార భాష హిందీని పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు ప్రావీణ్యత, పట్టుసాధిస్తే దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వారు ఉద్యోగ, ఉపాధి అవకాశాములు పొందడం లో ముందంజలో ఉంటారని కావున రాష్ట్రంలో ప్రాథమిక స్థాయి 1వ తరగతి నుంచి దేశ అధికార భాష హిందీని అభ్యశించే విధంగా హిందీ భాషను ఒక పాఠ్యాంశంగా చేర్చాలని అదే విధంగా గత ప్రభుత్వం రాష్ట్రం లోని హిందీ పండిన శిక్షణ కళాశాలలో ప్రవేశాలను ఆపి వేసిందని ప్రభుత్వం హిందీ పండిత శిక్షణ కళాశాల ప్రవేశాలు 2024 ఎల్‌పి సెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడే కళాశాల లకు ప్రత్యేకంగా నిర్వహించడం కొరకైన అనమతి ఇవ్వాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టిజి.భరత్, విద్యాశాఖా కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజుకి వేరుగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ, హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షులు సి.ఎల్.నాయుడు బృందం విన్నవించారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# రైతులకు, రెవెన్యూ సమస్యల పరిష్కరించడమే, ప్రజా దర్బార్ - ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండలంలో రైతులకు రెవెన్యూ సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రజాదర్బార్ వేదిక నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. శుక్రవారం, మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి, మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు, ప్రజా దర్బార్ రెవెన్యూ సమస్యల పరిష్కరం వేదిక కార్యక్రమం నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు పరిటాల సునీత, ధర్మవరం ఆర్‌డిఓ మ